# శాంతి -భద్రత - ప్రజా సేవే మా ధ్యేయం

## పల్నాడు జిల్లా పోలీస్ కార్యక్రమంలో నేర సమీక్షా సమావేశం





**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 11**

సెప్టెంబర్ నెల నేర సమీక్షా సమావేశం శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారి బి.కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు త్వరితగతిన నాణ్యమైన సేవలందించడంపై అధికారులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ప్రతి రోజు రెండు పూటల రోల్ కాల్ నిర్వహించి, వారానికి ఒకసారి పోలీస్ సిబ్బందితో సమీక్ష చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. స్టేషన్ రిసెప్షన్ వద్ద మర్యాదపూర్వకంగా వ్యవహరించే సిబ్బందిని నియమించి, ప్రజల ఫిర్యాదులను బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులను సమయానికి పరిష్కరించాలి అని చెప్పారు. మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, అవసరమైతే కేసులు నమోదు చేయాలన్నారు. 60, నుండి 90 రోజుల వ్యవధిలో దర్యాప్తు పూర్తిచేయాల్సిన కేసులను వేగంగా పూర్తి చేసి న్యాయస్థానాలకు పంపాలన్నారు. శక్తి కాల్స్‌పై తక్షణ చర్య తీసుకొని సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. మహిళా పోలీసుల సహకారంతో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అత్యవసర కాల్స్‌పై వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించి ప్రజలకు చెరువులో ఉండాలన్నారు. రాత్రి గస్తీ బృందాలను విభజించి విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. చట్ట ఉల్లంఘన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రాత్రిపూట అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వివరాలు పరిశీలించి వారిని పంపాలన్నారు. విద్యాసంస్థలు, వ్యాపార ప్రాంతాల్లో పగటి గస్తీ కొనసాగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, బహిరంగంగా మద్యం సేవించడం, ఫోన్ ఉపయోగించి వాహనం నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ గస్తీ నిర్వహించి అనుమానాస్పద ప్రదేశాలను పర్యవేక్షించాలన్నారు. చీకటి ప్రదేశాల్లో లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయలన్నారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచి, తరచూ నేరాలకు పాల్పడే వారిపై కొత్త షీట్లు ప్రారంభించాలన్నారు. స్టేషన్‌లలో నమోదైన కేసులను సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి, నిరంతరం తనిఖీలు జరపాలన్నారు. పరారీలో ఉన్న నేరస్తులు, తప్పిపోయిన వ్యక్తుల వివరాలను సాంకేతిక పరికరాల సహాయంతో గుర్తించాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పల్లె నిద్ర, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి, అనుమతి లేని విక్రయదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు పోలీస్ అధికారులు, విభాగాధిపతులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఉప ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు దశదిన కర్మకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్





**పెన్ పవర్, అక్టోబర్ 11, సంతమాగులూరు**

సంతమాగులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన గాడిపర్తి వెంకట్రావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ సమయంలో వెంకట్రావు అంత్యక్రియలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉండటంతో హాజరు కాలేకపోయారు. శనివారం వెంకట్రావు దర్శన కర్మ సందర్భంగా అడవి పాలెం గ్రామంలో శనివారం అడివి పాలెం గ్రామానికి వెళ్లి గాడిపర్తి వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతేకాకుండా మీకు అండగా ఎప్పుడూ ఉంటానని మనోధైర్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ తేలప్రోలు రమేష్ మండల నాయకులు చింతా రామారావు అట్లా పెద్ద వెంకటరెడ్డి, గుండపనేని సురేష్,చేవూరు వాసిరెడ్డి, మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు అభిమానులు పాల్గొన్నారు.

## బాలిక విద్యను ప్రోత్సహించాలి

### ఇనకొల్లు పోలీసు రావు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 11:**

బాలిక విద్యను ప్రోత్సహిస్తూ, బాలికలును సంరక్షిద్దామని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇన కొల్లు పోలీసురావు అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న గిరిజనుల బాలికల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్ధాలను నివారించి వారి హక్కులను తెలియపరచడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించిన విషయాన్ని ఆయన తెలిపారు. ప్రతినెల కరుణ జీవన్ మినిస్ట్రీస్ ద్వారా పదిమందికి చేయూతనిద్దాండ చైతన్య పరుద్దాం లో భాగంగా బాలికలకు నోటు పుస్తకాలు , పెన్ను, పెన్సిల్స్, ఆహార పదార్ధాలు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏకశిర నరసింహారావు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు ఎం పరమానంద కుమార్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఆలోచన మారితేనే స్త్రీకి నిజమైన సమానత్వం -ఎమ్మెల్యే గళ్ళా మాధవి..






**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 11**

భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ఆహ్వానం మేరకు గుంటూరు గోరంట్లలోని భాష్యం సమతా మమతా క్యాంపస్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "స్పార్క్ హర్ సమ్మిట్" కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. మహిళ సాధికారత కోసం ఉమెన్ సెంట్రిక్ కార్యక్రమాలు మాత్రమే కాకుండా పురుషులు కూడా ఈ చర్చల్లో భాగస్వాములు కావాలి. మహిళల పట్ల సమాజ దృక్పథం మారితేనే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ప్రేరణ మనలో ఒక చిగురును నింపుతుంది కానీ మన గమ్యాన్ని చేరడానికి అవసరమైనది క్రమశిక్షణ. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కృషి : ఈ నాలుగు గుణాలు ఉంటే ఎవరికీ అడ్డంకి ఉండదు. ప్రతి అమ్మాయి తనలోని సామర్థ్యాన్ని గుర్తించుకుని ధైర్యంగా ముందుకు సాగాలి. జీవితంలో ఎవరి తోనైనా పోల్చుకోవాల్సిన అవసరం లేద్మ్మ మన సొంత మార్గం మనమే సృష్టించుకోవాలి" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోషల్ మీడియాలో ఆకర్షణలకు లోనవకుండా, సానుకూల ఆలోచనలతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. "సోషల్ మీడియా మనకు సహాయకం కావాలి కాని మనపై ఆధిపత్యం చెలాయించకూడదు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, డీసీపీ కె.జి.వి. సరిత, సిఎస్‌బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మల్లవరపు బాలలత, భాష్యం పేరమ్మ, పేరమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం..

### ఎస్పి వకుల్ జిందాల్...



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 11.**

ప్రజల్ని ఇబ్బంది పెడుతూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సమాజంలో అలజడులు సృష్టించే అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలై ఎంతోమంది తమ జీవితాలను కోల్పోతున్నారని, ముఖ్యంగా విద్యార్డులు , యువత వీటికి దూరంగా ఉండాలని అయన కోరారు. జిల్లా ఎస్పి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వకుల్ జిందాల్ ను శనివారం జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మర్యాదపూకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్బన్ పరిధిలోని పలు అంశాలను , సమస్యాత్మక ప్రాంతాలను ఆళ్ళ హరి ఎస్పి వకుల్ జిందాల్ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయి సేవనం , రౌడీ షీటర్ల కదలికలపై పోలీస్ యంత్రాంగం మరింత కఠిన చర్యలు తీసుకోవటంతో పాటూ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆళ్ళ హరి కోరారు. భూ కబ్జాలు , సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్బంగా ఎస్పి వకుల్ జిందాల్ స్పందిస్తూ అసాంఘిక శక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలకు , పోలీసులకు మధ్య మంచి స్నేహ పూరిత వాతావరణం ఉందని , ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా తనను నేరుగా కలవొచ్చన్నారు. ఆర్థిక , సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కలిగేందుకు పోలీసులతో , సంభందిత నిపుణులతో సదస్సులు నిర్వహిస్తున్నట్లు వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మెహబూబ్ బాషా , వడ్డే సుబ్బారావులు వకుల్ జిందాల్ కు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాన్ని అందచేశారు.

## బిజెపి,పార్టీ కోసం పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న గంగాధర్... మంత్రి సత్యకుమార్ యాదవ్..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 11.**

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని సచివాలయం లోని వారి కార్యాలయం నందు కలిసి ధన్యవాదములు తెలియ చేయడం జరిగింది ఈసందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా పార్టీ కోసం పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న గంగాధర్ కు భారతీయ జనతా పార్టీ ఇచ్చిన గౌరవమే బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యత అని పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీగా పని చేసిన గంగాధర్ కార్పొరేషన్ అభివృద్ధికి, పేద బ్రాహ్మణులు గుర్తించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచిస్తూ అభినందనలు తెలిపారు మంత్రిని కలసిన వారిలో బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్ బిజెపి సీనియర్ నాయకులు ఈమని మాధవరెడ్డి యువమోర్చా నాయకులు జంధ్యాల సాయి రాధాకృష్ణ తదితరులు వున్నారు.






## ముఖ్యమంత్రి చంద్రబాబు మంచితనాన్ని అలుసుగా తీసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి -రాచకొండ లక్ష్మయ్య...


**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 11**



మనతెలుగుదేశంపార్టీ వారు మర్చిపోయిన ఒక సంఘటనను నేను గుర్తు చేద్దాము అని రాస్తున్నా. వైస్సార్ ముఖ్యమంత్రి గా వున్న రోజుల్లో సురేష్ రెడ్డి స్పీకర్ గా కొనసాగుతున్న రోజుల్లో నాటి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కరణం బలరాం ప్రకాశం జిల్లాలో జరిగిన ఒక రాజకీయ సభలో ప్రసంగిస్తూ "సభలో స్పీకర్ నియంతలా వ్యవహరిస్తున్నారు, ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారు, అని వ్యాఖ్యానించారు అప్పటి శాసన సభ్యులు కరణం బలరాంఈ వ్యాఖ్యలు స్పీకర్ స్థానం గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు అని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు నాటి కాంగ్రెస్ శాసనసభా పక్షం కరణం బలరాం మీద అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేసారు. దానితో విచారణ జరిపిన ప్రివిలేజ్ కమిటీ అసెంబ్లీ బయట ఎక్కడో రాజకీయ సభలో ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలను సభకు ఎలా ఆపాదిస్తారు అని వాదించిన కరణం బలరాం వాదనను పరిగణలోకి తీసుకోకుండా ఆయన స్పీకర్ స్థానం గౌరవానికి భంగం కలిగించారు అని నిర్ధారణ చేసి కరణం బలరాం గారి ఏమ్మెల్యే సభ్యత్వాన్ని 6 నెలల పాటు సస్పెండ్ చేసారు.అంటే 6 నెలల పాటు ఆయనకు శాసనసభ్యుడు హోదా ఉండదు అన్నమాట. మరి నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శన పేరిట యాత్ర సందర్భంగా ప్రెస్ మీట్లో మాట్లాడుతూ స్థానిక ఏమ్మెల్యే మరియు స్పీకర్ అంటూ అయ్యన్న పాత్రుడు ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకటికి రెండుసార్లు సిగ్గు లేదా సిగ్గు పడాలి అనే అభ్యంతరకర పదాలు వాడటం జరిగింది. మరి వాళ్ళ నాయన చూపిన బాటలోనే నేటి కూటమి శాసనసభా పక్షాలు కూడా స్పీకర్ స్థానం గౌరవానికి భంగం కలిగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వ్యవహారశైలి కూడా అసంబ్లీ ప్రివిలేజ్ కమిటీకి రెఫెర్ చేయాలి,అతన్ని పిలిపించి విచారించి తీరాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య డిమాండ్ చేస్తూ అతని మీద వెంటనే చర్యలు తీసుకుతీరాలి. ఆరోజుల్లో నంద్యాల ఉపఎన్నిక సందర్భంగా నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు ని ఉద్దేశించి నడి బజార్లో కాల్చాలి అన్న రోజే అతని మీద చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉదాసీనత ప్రదర్శించిన పర్యవసానం నాటి నుంచి నేటి వరకు నేను ఎవరిని అయినా ఎంత మాట అయినా మాట్లాడి తీరుతాను నన్ను ఎవరు ఏమీ పీకలేరు అనే బరితెగింపు ధోరణి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రబలిపోయింది. ఏదో ఒక స్టేజ్ లో అటువంటి వైఖరిని కట్టడి చేసి తీరాల్సిందేనని లక్ష్మయ్య అన్నారు,ఎలా అయినా ఎవరిని అయినా ఏది అయినా మాట్లాడుతాను. అలా మాట్లాడటం కోసమే నేను పెట్టిపుట్టాను అనుకునే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బరితెగింపు ధోరణికి,నీవు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా ఎదురు కాబోయే పరిస్థితులు పరిణామాలు ఇవి అని అతనికి రుచి చూపి తీరాల్సిందేనని ఇప్పటి వరకు ప్రదర్శించిన ఉదాసీన వైఖరి ఇక చాలు, మీరు మంచితనం ప్రదర్శిస్తుంటే అతను దాన్ని చేతగాని తనం జగన్మోహన్ రెడ్డి అనుకుంటున్నాడు. మా నాయకత్వం చేతగాని వారు కాదు అని మాకు నమ్మకం వుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి నేను ఒకటే విన్నపం చెబుతున్నాను దయచేసి వెంటనే చర్యలు ప్రారంభించండి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## పి జి ఆర్ ఎస్ వచ్చే ప్రజల ఫిర్యాదులు రాయడానికి ప్రత్యేక పోలీస్ సిబ్బంది కేటాయింపు.. ఎస్పీ వకుల్ జిందాల్..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 11**



ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ (పీజీర్స్) కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి వస్తున్న ప్రజలు తమ ఫిర్యాదులు రాసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే విధంగా ఫిర్యాదులు రాయించుకోవడానికి డబ్బులు కూడా వెచ్చిస్తున్నారని, పేద ప్రజలు నగదు చెల్లించలేక అవస్తలు పడుతున్నారని జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చినది. ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యం. గా పని చేస్తున్న ఎస్పీ ప్రజల ఫిర్యాదులు రాసిపెట్టడానికి సుశిక్షితులైన పోలీస్ సిబ్బందినీ కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కావున ప్రజల యొక్క నగదును, విలువైన సమయాన్ని ఆదాచేయడం కోసం వచ్చే(ది.13.10.2025) సోమవారం నుండి జిల్లా పోలీస్ కార్యాలయంలో పీజీర్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు వారి ఫిర్యాదులు రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయపడతారు అని ఎస్పీ తెలిపారు.

## ఉపాధి హామీ శ్రామికులు ఈ కేవైసీ చేయించు కోవాలి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 11:**

ఉపాధి హామీ శ్రామికులందరు ఈకేవైసీ చేయించు కోవాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు చెప్పారు. కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెం లో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలు అనే మాటను తొలగించి శ్రామికులు గా మార్చిందన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న శ్రామికులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించిందన్నారు. దాని ద్వారా నిధుల దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బి. రాంబాబు పాల్గొన్నారు.



